# ధర్మసాధని

[బ్రాహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౮.
సంచిక ౧౪.

కాకినాడ:—శనివారము, ౨, ఏప్రిలు, ౧౯౨౧.

చందా సం॥ రు. ౩
విడిసంచిక అ ౧.


## ఓమ్.

ఏనీగుణములు కర్ణేంద్రియంబులు సోఁక దేహతాపంబులుదీఱిపోవు;
ఏనీశుభాకార మీక్షింపఁ గన్నుల నఖిలార్థలాభంబు గలుగుచుండు;
ఏనీచరణసేవ నేప్రొద్దుఁ జేసిన భువనోన్నతత్వంబు బొందఁగలుగు;
ఏనీలసన్నామ మేప్రొద్దు భక్తితోఁ దడవిన బంధసతతులు వాయు;
నట్టి నీయందు నాచిత్త మనవరతము
నచ్చి యున్నది, నీయాన నాన లేదు;
కరుణఁ జూడుము సర్వేశ! పరమపురుష!
చిన్మయాకార! సన్మౌని చిత్తచోర.'

— —

## ప్రకృతి.

——:o:——

ప్రకృతి సత్య మిథ్యా స్వరూపములఁ దెలిసి
భావి పరిణామ భాగ్య సంపదలఁ దెలిసి
కాల చక్ర పరిభ్రమణ కారణంబు
కాల పరిణామ సంస్కార కారణంబు
దెలిసి తెలిపెడు తెలివినిఁ దెలిసి ప్రజల
కెపుడు నిచ్చాధికంబుల నిచ్చుచుండు
ప్రకృతి తేజ స్వరూప సంపదల నీను
ప్రకృతిలో తేజ మైక్యమై పరగుచుండు
సంతెగాని యవ్యక్త మహాంధకార
బంధురంబయి లేదు, ఈశ్వరుని ప్రకృతి
ప్రకృతి పరమేశ్వరునకు సంబంధ మొకటె
ప్రకృతి జడమని కొందఱు పలికినారు
ప్రకృతి యసదని కొందఱు పలికినారు
పలుకులకు నందరాని యీ ప్రకృతిఁ జూచి
కళల మార్చెడు దీని వైఖరిని జూచి
ప్రకృతి పరమాత్మ యని మేము పలికినాము

ప్రకృతి సకలార్థ సిద్ధికిఁ బట్టుకొమ్మ
ప్రకృతి పురుషులె లోక సంగ్రహము ప్రజలు
వికృతరూపులు, ఆత్మయే పరమమును
సర్వమత్త మబాధక మై వెలార్చు
కపిలుఁ డిది లెక్కపెట్టి సాంఖ్యమున వ్రాసె
గాని స్వాతంత్ర్య మాత్మకు గలుగుననుచు
నెఱుఁగఁడయ్యెను మాయను నెఱుఁగఁడయ్యె
జడుని పగిది భవాబ్ధిని యుడుగఁడయ్యె

... ... ...

కొమ్మ చిగురించు కోకిల కూయనేర్చు
కాకి యఱచును పురివిప్పి కేకియాడు
పద్మిని ప్రభాతవాతి సంపదను జూచి
నవ్వెనోయన వికసించు జవ్వనంబు
ప్రేమ పూరిత కలశమై వెలయు నిట్లె
ప్రకృతి బహుభంగులై గాన బడుచునుండు
నీవు గుణముల నరికట్టి నెనరుగలిగి
విశ్వమానవ లోకంబు వెదకితేని
సత్వ సంపన్నుఁడే ప్రపంచమున యోగ్యుఁ
డతని మ్రోలనె ప్రకృతి జోహారుసేయు
నతని యెదుట తృణప్రాయమై వెలార్చు
అతని పూజింత్రు విబుధు లత్యంత మతిఁను
బ్రాహ్మణుండైనఁ గడజాతి స్వపచుఁడైన
పూజ్యుఁడగు గాని సద్గుణ పూజ్యుఁడైన
వాఁడుదగ్రపీఠం బెక్కనాడు మన్న
వేద వేదాంగములు నేర్చి వెలయుచున్న
నిష్ప్రయోజన మన్నిట నిమ్యుఁ డతఁడు.

# భారత జాతీయత.

—:o:-:o.-:o:—

[శ్రీ రవీంద్రనాథ ఠాకూరుగారు.]

## I.

భరతఖండముయొక్క నిజమైన సమస్య రాజకీయము కాదు, సాంఘికము. ఈస్థితి హిందూదేశమునందు మాత్రమే గాక సకలదేశములయందును ఉండియే యున్నది. కేవలము రాజకీయమైన యభివృద్ధియందు నాకెంతమాత్రమును విశ్వాసము లేదు. పాశ్చాత్యదేశములందు రాజకీయ సమస్యలు వారి ఉన్నతాదర్శములను భగ్నపరచినవి. అట్టి రాజకీయ స్థితిని పొందుటకే భారతీయులును ప్రయత్నములను చేయుచున్నారు. కాని చిరకాలమునుండి జాతి ఐక్యతను కలిగియున్నట్టియు, దేశవాసులు సుఖముగ జీవించుటకు వలసినన్ని వసతులు లేనట్టియు, ఐరోపాఖండమునందు నాగరకత రాజకీయముగను వ్యావహారికపు పోటాపోటీగాను పరిణమించెననుటలో నాశ్చర్యము లేదు. ఏలనగ వారికి తమలో తమ కేవిధమైన చిక్కులును ఉండకపోవుటయే గాక మిక్కిలి బలవంతులును, దురాశగలవారును, అయిన తోడి దేశీయుల నెదుర్కొనవలసిన అగత్యములుండుచు వచ్చెడివి. కనుక తమలోతాము సంపూర్ణ ఐకమత్యభావమును సంపాదించి, యితరులమీద కన్ను వేసియుండి వారియెడల పడవలసిన జాగ్రత్త పడుచుండుటయే వారి ప్రధాన సమస్యగా నుండెడిది. పూర్వకాలమునందు వారిలో వారు క్రమమైన యేర్పాటులను చేసికొని యితరులను కొల్లగొట్టుచుండెడివారు. ఇప్పుడు కూడ అదేబుద్ధి వారి నాశ్రయించుచున్నది— క్రమపద్ధతుల నేర్పరచుకొనుట, ప్రపంచమును దోచుకొనుట.

కాని చరిత్రప్రారంభము నుండియు గూడ హిందూదేశమును బాధించుచున్న గొప్ప సమస్య ఒకటే కలదు. అదేదనిన జాతిసమస్య. ప్రతిజాతియు ఈశ్వరుడు తన ద్వారమున ప్రపంచమునకు వెల్లడి చేయదలచిన ప్రత్యేకసందేశమును గుర్తించి దానిని మరువకుండవలెను. హిందూదేశమందలి ప్రజలు ఈశ్వరనియామకమైన స్వకార్య నిర్వహణమును విడిచి, రాజకీయవేషము వేయబోయిరేని నలుగురిలోను నగుబాట్ల పాలగుదురు.

చిరకాలమునుండి భారతదేశము తీర్పననుకట్టి ప్రయత్నము చేయుచున్న జాతి ఐక్యతసమస్యను అమెరికా ఖండవాసులు గూడ అదే విధమున నెదుర్కొనవలసి యున్నారు. అమెరికా ఖండవాసులలో ననేకమంది హిందూదేశములోని కులభేదము లేమగుచున్నవని నన్నడుగునప్పుడు ఇట్టిచిక్కు సమస్యలు వారికేమియును లేనివారి వలెనే యడుగుదురు. ఈప్రశ్ననే కొంచెము మార్చి "నాయనలారా, నీగ్రోలనుగూర్చియు, రెడ్ ఇండియనులను గూర్చియు మీ రేమి చేయుచున్నారో?" అని అడుగవలెనని బుద్ధిపుట్టుచుండును. ఏలనగా వారియెడల మీకు కులభేదభావము పోనేపోలేదు. ఇతరజాతులమధ్య మీరు ఔన్నత్యమును పొందుటకు దౌర్జన్యపద్ధతులను అవలంభించిరి. ఈ అమెరికాదేశమునందు జాతిసమస్యను మీరు పరిష్కరించుకొనేటంతవరకు హిందూదేశమును గూర్చి ప్రశ్నించుటకు మీ కధికారము లేదు.

జాతులలో ఐకమత్యమును పెంపొందింపజేయుటకు ఒకరితో నొకరికిగల నిజమైన భేదములనుగుర్తించి అందరిని కలిపి యేకముఖమునకు తీసికొని రాగలిగిన సమరసభావమును కలిగించుటకు ఇండియా ప్రయత్నించినది. మహాభక్తులు, నానక్, కబీరు, చైతన్యుడు మొదలగువారు సమస్తజాతులకును ఈశ్వరుడొక్కడే, ఏకమేవా ద్వితీయం బ్రహ్మమనెడు ఉత్కృష్ట సిద్ధాంతమును, బోధపరచుచు దానినే సకలజాతులను బంధింపదగిన సూత్రముగా వ్యక్తపరచిరి.

భారతదేశసమస్యను తీర్చుకొనగలిగితిమేని తద్వారమున ప్రపంచముయొక్క సమస్యలను గూడ తీర్చుటకు తోడ్పడగలుగుదుము. హిందూదేశము చిరకాలమునుండి యేస్థితిలోనుండి యున్నదో, నేడు ప్రపంచమంతయు నాస్థితిలో నున్నది. ప్రకృతిశాస్త్రకౌశలముచే నిప్పుడు యావత్ప్రపంచమును ఒక్క దేశముగా మారినది. సమస్త జాతులను బంధింపజేసి, యేకముఖమునకు తీసికొని రాగలిగిన, రాజకీయసూత్రముకాని యొక ధర్మసూత్రమును కనిపెట్టవలసిన కాలము సమీపించుచున్నది. హిందూదేశము తన సమస్యను చక్కగా పరిష్కరించుకొనగలిగినయెడల ఆపరిష్కారమే మానవజాతికి మహాప్రసాదము కాగలుగును. ప్రపంచమున చరిత్రయనునది ఒకటే కలదు. అదేదనిన మానవుని చరిత్రయే (మానవుని స్వభావమే), వివిధజాతులయొక్క చరిత్రలు ఆ విశ్వమానవ చరిత్రలో వేరువేరు అధ్యాయములని చెప్పనొప్పును. అట్టి మహోత్కృష్ట విషయమును నిరూపించుటకొరకు తాను త్యాగమును చూపుటకు హిందూదేశ మెప్పుడును సంతోషముతో సంసిద్ధమయి యున్నది.

ప్రతివ్యక్తియు ఆత్మానురాగము కలిగియున్నాడు. అందుచే తనలో నుండెడు పశుస్వభావము తన స్వార్థపోషణముకొరకు నితరులతో తగవులాడునట్లు చేయుచున్నది. కాని, సానుభూతి, పరస్పర సహకారము, అనెడు ఉత్కృష్టగుణములు కూడ మానవునకు గలవు. ఏజాతికి నీఉత్కృష్టనైతిక బలములేక, యితరులతోడి, తన సమానత్వమును గుర్తించుకొనదో అట్టిజాతి నాశమైనను కావలెను. లేదా అతి హీనస్థితిలోనైనను ఉండవలెను. ఎవరిలో ఈ సహకారభావము బలముగానుండి యున్నదో, అట్టివారు నిజమైన నాగరికతను పొంది, ఎన్ని దెబ్బలకో, తాళి, చెక్కుచెదరక నిలువగలిగియున్నారు. కనుక సృష్టి ఆదినుండియు మానవు లొకరితోనొకరు తగవులాడుకొనుటయె లేక స్నేహభావముతో నుండుచు ఒకరిలో నొకరు ఐక్యమగుటయో, తమ స్వార్థమునే చూచుకొనుటయో లేక జన బాహుళ్యముయొక్క హితముకొంకే పాటుపడుచుండుటయో, కనుపించుచున్నది.

పూర్వకాలమున భూగోళసంబంధమైన హద్దులు ఇప్పటివలె నుండనప్పుడును, ఒకరిని గూర్చి ఒకరు తెలిసికొనుటకు గల సౌకర్యములు బహుస్వల్పముగా నుండినప్పుడును యీసమస్య కఠినతరముగా నుండెడిదికాదు. మానవులు, ఎవరిప్రత్యేకస్థలము నందువారు ఐకమత్యభావమును పెంపొందించుకొనిన సరిపోయెడిది. ఆకాలమున తమలో తాము ఏకీభవించి యితరులతో తగవులాడుచుండెడివారు. ఈవిధముగా నేకము కావలెనని వారిలో వారికి

ఈశ్వరభక్తిని. అభివృద్ధి పరచిరవి. ఆ ప్రారంభదశయందు ఆ ప్రత్యేకజాతి యందుండిన మానవులందరును ఒకరితో నొకరు స్నేహభావమున నుండి అన్ని కార్యములను నిర్వహించుకొనుటయే ప్రధానవిషయముగా పరిగణించెడు వారు. ఎవరు తమలో నుండెడు సుస్వభావముచే నీవిషయమును గుర్తించిరో, అట్టివారు మానవులుగా చరిత్రయందు, నిలువబడ గలిగిరి.

ఈ నవయుగమున సకల దేశవాసులును పూర్వమువలె గాక ఒకరితో నొకరు సంబంధములను పెట్టుకొని ఒకచోటికి చేరుచున్నారు. ఇందువలన మనకు రెండు గొప్పసమస్యలు ఉదయించుచున్నవి. ఈప్రత్యేకజాతులు ఒకరితో నొకరు కలహించుకొని తమ ప్రత్యేకతను నిలువ బెట్టుకొనుటకు ఒకరి నొకరు చంపుకొనవలెనా లేక అందరిని సమరసభావమునకు తీసికొనివచ్చి పరస్పర సహకారముతో మెలగుటకు తగిన ఉదారసూత్రములను కనిపెట్టి వాని నవలంబింపవలెనా, యనునవియే సమస్యలు.

ఎవరు ఆధ్యాత్మిక ఐక్యత అందరకును కుదురుట సాధ్యమని గుర్తించి, ప్రేమతో మెలగి, యితరులును తమవంటి వారే యనియు, కష్టనిష్ఠూరములు ఉభయులకును సమానమే గనుక, తమ యభివృద్ధికి మాత్రమే గాక యెదుటివారియొక్క అభివృద్ధికొరకు కూడ చూడవలెనని గుర్తించెడు ధర్మభావమును కలిగియుందురో వారు ఈ నవయుగమున తమ స్థిరమైన స్థానమును బడయుటకు అర్హులు. ఎవరు దీనిని గుర్తింప నేరక అసహనభావముతో నుండి కలహమునకు కాలు దువ్వుదురో, అట్టివారు తమ స్థానమును పోగొట్టుకొందురు. నేడు మనయెదుట నుండెడు గొప్పసమస్య యిదియే. దీనియందు మన సుస్వభావముద్వారా మన మానవత్వమును నిరూపింపవలసి యున్నారము. ఇతరులను నాశముచేయు నట్టియు, హింసించునట్టియు, ఇతరులను కష్టపెట్టి ఫలితములను మనము పొందుటకు వీలగునట్టియు, ప్రతిష్ఠాపనము లీతరుణమున మనము సాయము చేయజాలవు. సాయము చేయక పోవుటయే గాక తమ బలము చేతను, మానవస్వభావమునే హరింపజేయగలిగిన తమ పశుబలము చేతను అట్టి ప్రతిష్ఠాపనములు, మనము ఉత్కృష్ట నాగరిగతను పొంది ధారాళ జీవితమును గడపుటకు తప్పక అడ్డుపడి మన కాళ్ళకు సంకెల లయి తీరును.

జాతియొక్క పరిణామావస్థయందు పూర్వపు స్థలహద్దులు స్వాభావికముగను, యథార్థముగను ఏర్పడిన వగుటచేత ఆహద్దులలో, 'మనము సోదరత్వము చూపవలెను' అనెడు నైతిక విజ్ఞానము ప్రజలలో వ్యాపించియుండెడిది. పూర్వము ఏయే కారణముల వలన నీ ఐకమత్యము అవసరముగు చుండినదో ఆ కారణములును ఆ ఐకమత్యమును గూడ నశించి చిరకాలమునుండి వచ్చుచున్న నామమాత్రపు హద్దులును సోదరత్వమును నిలిచినవి. కనుక మానవునియొక్క నిజమైన ధర్మబలము విజృంభించి వీనితో పోరాడి జయించుటయో లేక ఆత్మవినాశము చేసికొనుటయో జరుగవలసిన కాలము ఆసన్నమైనది. మానవునిలో నుండెడు మరాళ, క్రూర యుద్ధసన్నాహములు కొని పోబడును. భూమ్యాకాశములు, మలినము, పొగ అంధకారము మొదలగు వానితో నిండిపోవును. తప్పక ప్రపంచము ఆత్మవినాశమునె పొంది తీరును. అందుచేత మానవుడు కష్టపడి తనలో నుండెడు స్వాభావమైన ప్రేమభావమును ధర్మపరతను పైకిదీసి, యీ ప్రత్యేక ప్రత్యేకజాతులను మాత్రమే గాక యావద్విశ్వ మానవప్రపంచమును ఒక్క త్రాటితో బంధింప గలిగిన నూతన పరిస్థితులను తెచ్చిపెట్టవలెను. మానవజాతియొక్క ఆధ్యాత్మిక సంయోగమున, తనవ్యక్తిని చూచుకొన గలిగినట్టి పరిస్థితులను, తనలోను తన చుట్టు ప్రదేశములందును ప్రతిమానవుడును కల్పించుకొని తీరవలయును. లేకపోయిన 'మానవజాతియే నిలువదు' అనెడు వాణి నలువైపులనుండియు నీ నూతనశకమున వినవచ్చుచున్నది.

మానవునియొక్క పశుస్వభావమును గుర్తించుకొని దాని యందుండజాలక గిజగిజ తన్నుకొని యేవిధమున నిజమానవ స్వభావమునకు రావచ్చునో నిరూపించు సందేశమే నిజముగా పాశ్చాత్య దేశములనుండి రావలసియే యుండినయెడల ఆబాధ్యతను పైన వేసికొని యీశ్వరునియొక్కయు మానవునియొక్కయు ఆశలను నెరవేర్చగలిగినది తప్పక అమెరికాఖండమే కాగలదు. ఉండినదానితో సంతుష్టిపడక యింకను ఔన్నత్యమును బడయవలెనని యాసించు దేశము అమెరికాఖండము. ఐరోపాఖండము తన ఆచారములందును, బుద్ధికుశలతయందును గూడ నొక విధమైన యుక్తితో గూడిన స్వభావమును నేర్పరచుకొనియె యున్నది. ఇంకను అమెరికాఖండ మటుల స్థిరపడలేదు. ప్రకృతి మారుచునే యున్నది. పూర్వాచారపద్ధతులకు కట్టుబడక యుండి కాలమునుబట్టి మారుచుండుటయు, నూతన విషయములను గ్రహించి అవలంబించుటయు, అమెరికాయొక్క లక్షణములని గుర్తించి ఇంకను ఆదేశము తన యౌవనావస్థను గోల్పోవలేదని తలచుచున్నారు. అమెరికాయొక్క పునాది భవిష్యత్కాలములో వేయబడునే కాని యింతవరకును వేయబడి యుండలేదు. ఎవరికైనను యోగదృష్టి యుండి ముందుకాలమున నిర్మింపబడబోవు అమెరికాను చూడగలిగిరేని వారు ఆదేశమును చూచి ఆనందింపగలరు.

త. న. శ.

---

# ఆత్మార్పణము.

——:o:——

జీవితము శాశ్వతముకాదు. రాబోవు క్షణము మనదికాదు. మనజ్ఞానము తూలకమునుపే మన యింద్రియములు అవశము గాకమునుపే, మనమాయన వశులమగుదము. మన మొంటరిగా వచ్చితిమి. ఒంటరిగా పోవుదము. మన మెంతో ప్రేమతో పెంచెడు శరీరమునే దిగబెట్టి పోవుచుండగా, ఇతరవస్తువులను గురించి చెప్పడ మెందుకు? ధర్మమొక్కటే, సత్యానుసరణ ఫలమొక్కటే, మనతో వచ్చునది. అదొక్కటె మన స్వార్జితము. ధనమువలన అమృతత్వము రాదు. సంతానము వలన రాదు. సత్కార్యముల వలన రాదు.

సత్యమేవజయతే

# దేశాభిమాని

2 1921
శనివారము, ౨, ఏప్రిలు, ౧౯౨౧.

## స్పర్శదోష నివారణ సభ.

:o:-:o:-:o:

గతమాసము ౨౭ వ తేదిన స్పర్శదోష నివారణ సభ శ్రీ గూడూరి రామచంద్రరావు పంతులుగారి యాజమాన్యమున ఏలూరులో జరగినది. ఆమరుచటి దినము జరుగనున్న ఆదిమాంధ్ర మహాసభకు వచ్చిన ఆదిమాంధ్రులును, ఏలూర్పు పౌరులు పలువురును, ఇతర గ్రామముల నుండి వచ్చిన కొందరును సభనలంకరించిరి. ఉదయమున అధ్యక్షులును, ఉమర్ అలీషాకవి గారును ప్రసంగములు గావించిరి. సాయంకాలము అస్పృశ్యతను తొలగించుటకై యొక తీర్మానము ఉపపాదింపబడి సభ్యులెల్లరిచే నేకగ్రీవముగా నామోదింపబడెను.

అంటు దోషము మహాపాపమనియు, దానినుండి విడువడిననె గాని దేశమునకు ముక్తి లేదనియు, నేడు అనేకులు నుడువుచున్నారు. కాని ఆచరణభాగమున ఈవిషయమునకు తగినంత ప్రాముఖ్యత నొసంగబడుట లేదు. సభకు ఇతరప్రాంతముల నుండి వచ్చిన అగ్రకులజుల సంఖ్య అత్యల్పముగా నుండుటను బట్టియె వారు దీనిని గురించి యెంత శ్రద్ధ వహించుచున్నది విస్పష్టము. కాని యేతెంచిన కొలది మందియు స్పర్శదోషమును విడుచుటయె గాక జాతిమత భేదములు పాటింపక అందరు కలసి భుజించిరని తెలుపుటకెంతయు సంతోషముగా నున్నది. తోడి వారల నధోగతికి తెచ్చుటచే వారితో పాటు దేశీయులెల్లరు అధోగతికి వచ్చిరి. పంచముల నుద్ధరించుట యన తమ్ముద్ధ

అధ్యక్షులు, వెంటనె అస్పృశ్యతను తొలగింపబడ వలెననియు, శుచి, నమ్మకము విషయములో పంచములు ఇతర కులస్థులకు తీసిపోరనియు చెప్పి సభ్యుల నీక్రింది విధమున హెచ్చరించిరి.

“మా మిత్రులు డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు రమారమి ౧౫ సంవత్సరములనుండి ఒక మాల నౌకరును తమ యింటిలోని పనులు చూచుటకై యుంచుకొని యున్నారు. ఒక్క భోజన గృహములోనికి తప్ప, ఇంటిలోని యన్ని భాగములయందు నీతడు తిరుగును. అతినమ్మకముగ సంచరించుచున్నాడు. వేయి రూపాయల సంచి నిచ్చినను ఆతడు జాగ్రత్తగ తిరిగి అప్పగించుచున్నాడని పట్టాభిగారె నాతో చెప్పియుండిరి. కావున సభాసదు లందరు ఇట్టి పనులను వారల కొసంగి, వారి యంటుదోషమును బాపి దేశోద్ధరణమును గావింపవలయునని ప్రార్థించుచున్నాను.”

పంచములు స్వయముగ నిర్వహింపవలసిన కర్తవ్యమును గూర్చి ఉమర్ అలీషా కవిగారు చెప్పిన యీక్రింది మాటలు ఆదిమాంధ్ర సోదరులు ముఖ్యముగ గమనింతురు గాక !

“అగ్రకులములవారేమో అన్యాయమును గావింపుచుండిరని వారిని నిందించుటవలన ప్రయోజనము లేదు. ఎవరి కాళ్లమీద వారు నిలువబడి, ఎవరి వికాసమును వారు సంపాదించుకొనవలసిన కాలములో ఒకరు తమకు సహాయము చేయలేదనుట కన్న వెఱ్ఱితనము మరొకండు కనుపింపదు. ఒకరి సహాయమపేక్షించినచో నేను కుర్చీపై కూర్చుండబెట్టవచ్చును. కాని నిత్యమును నెవరు వానినటుల కూర్చుండబెట్టగలరు? కావున ఘనత కావలయునన్న దానిని పొందుటకు తగిన యర్హత యుండి తీరవలయును ఆ యర్హతను సంపాదించుకొనినపుడే ఎవనికైన ఆధిక్యత కలుగకలదు. అది ఒకరు కలిగించిన కలుగునది గాదు.”

స్పర్శదోష నివారణ విషయమై తీవ్ర ప్రయత్నములు సలుపబడిన, పూర్వాచార పరాయణులు జాతీయోద్యమమునకు దూరముగ నిలతురేమొ యను భయము పలువుర బాధించుచుండును. ఈతీరున కూడిక తీసివేతలు వేయుచున్నంతవరకు, మనము ఒక అడుగైనను జాతీయోద్యమమందు గాని యింకే యుద్యమ

దోషము పాపమని గుర్తించిన వారెల్లరు అది యే మాత్రము పాటింపమని తక్షణము దీక్ష వహించవలెను. వారి నిష్కపట వర్తనమె దేశమును అతి త్వరితముగ మార్చును. 'సత్యమేవ జయతే' యను వాక్యము హృదయమున నిలిపి, సామాన్యచింత లన్నియు విడిచి, ధర్మాచరణకై గడంగుటకు దేశీయులు నేర్చుకొందురు గాక !

---

కార్వే పండితుని యుపదేశము:—

దేశ పరిస్థితుల కనుగుణముగ ఆడంబర మేమియు లేక కార్యములు సేయుచు దేశారాధనయందు జీవితము గడపు పుణ్యపురుషులలో కార్వేపండితు లొకరు. స్త్రీ విద్యాభివృద్ధికి వారు చేసిన కృషికి పూనా వితంతు శరణాలయము సాక్ష్యము. మరియు నుచిత పద్ధతిని స్త్రీలకు విద్య గరపుటకై నారీ విశ్వవిద్యాలయము స్థాపించి స్థిరకీర్తి గాంచిరి. వారిప్పుడు చెన్నరాజధానియందు పర్యటనము చేయుచున్నారు. చెన్నపురి యందు వారొక యుపన్యాస మిచ్చిరి. అందు మన హిందూ దేశాభ్యున్నతికై మన మేమి ముఖ్యముగ గావింపవలెనో యీక్రింది విధమున తెలిపిరి.

"హిందూదేశము ఇతర జాతులతో సమాన గౌరవమును వహించవలెనన్న స్త్రీలను విద్యావిహీనలుగ నుంచరాదు. నిమ్నజాతులను గూడ నుద్ధరించవలెను. స్త్రీలకు పురుషులతో పాటు సమానముగ విద్యను గరపవలయును. బాలికా బాలురకు మనము అన్యభాషయందు విద్యను చెప్పించి మహాలోపమును తప్పును గావించుచున్నారము. ఏ విదేశమునకు బోయి జూచినను వారు తమ మాతృభాషలోనే విద్యను నేర్పుచుండుట జూడగలము. మనము దేశభాషలను ప్రధానముగ నెంచి పోషింపవలయును."

---

టాల్‌స్టాయి పాఠశాల:—

రష్యా దేశములో యాస్నయా పోలియానా యను గ్రామమున టాల్‌స్టాయి గారిచే స్థాపింపబడిన పాఠశాలను గూర్చి శ్రీ అ. నారాయణరావు ఎమ్. ఏ. గారు 'ఉపాధ్యాయబోధిని' యందు వ్రాసిన వ్యాసములో దాని ముఖ్యపద్ధతు లీక్రింది విధమున వివరింపబడెను.

"ఈ పాఠశాలలో విద్య నుచితముగనే చెప్పుదురు. [illegible]మున నలుబది మంది విద్యార్థులున్నను, యులు నలుగురు. ప్రతిదినము, ఆరేడు పాఠములు జరుగును. టాల్‌స్టాయికూడ పాఠములను బోధించును. ఈయన యుద్దేశమున, పాఠశాలయనగా, శిక్షితులయిన యుద్ధభటుల సమూహము వంటి సమూహము కలది గాదు. గొఱ్ఱెమందలవలె నందఱు నొక్క విధమయిన నడచునట్టిదియు కాదు. ప్రతి విద్యార్థియు అతని నైజమును, వ్యక్తిత్వమును ప్రకటించుటకై కొంతవఱకు స్వాతంత్ర్యము ఆవశ్యకము. ఇంతియ కాదు. అల్లరి యవసరము. టాల్‌స్టాయి తన పద్ధతిని ఇతరుల పద్ధతితో సరిపోల్చి మూడు సూత్రములను తేల్చినారు. అవి యేమనగా (౧) సామాన్యముగా ఉపాధ్యాయుడు తనకేది తేలికయొ ఆపద్ధతి నవలంబించును. (౨) ఉపాధ్యాయునికి తేలికయైనది విద్యార్థులకు రుచింపదు. (౩) విద్యార్థుల కేపద్ధతి రుచించునో అదియే యుత్తమమైనది."

చదువు చెప్పుట యన దూడలు కాయుట కాదని యుపాధ్యాయులెల్లరు గ్రహించి మహనీయులు చూపు విద్యా విధానములు బాగుగ పరిశీలించి యుచితరీతిని విద్య గరపుటకు పూనుదురు గాక యని గోరుచున్నాము.

---

పోష్టల్ ఖర్చులు:—

పోస్టుఖర్చులలో ఈమార్పులు చేయబడెను. తులము బరువుగల ఉత్తరమునకు మూడు కానులును, ఒకటి మొదలు రెండున్నర తులముల వరకు బరువుగల ఉత్తరమునకు అణాయును రేటు. ౮ తులములు మించని బరువుగల పత్రికలకు కానియు, ఆపైన ౨౦ తులముల వరకు బరువుగల వానికి అర్ధణాయును ఛార్జియుండును. కాని కార్డులు తీసివేయబడవు. ఈమార్పులు ఈనెల ౧౫ వ తేదినుండి అమలులో పెట్టబడును.

---

మహాత్మా గంధి ఆగమనము:—

మహాత్మా గంధి ఆంధ్రదేశమున ఒక వారము పర్యటనము చేసెదరు. ఇంతవరకు బరంపురము, విజయనగరము, విజయవాడ పట్టణములను విజయము చేసిరి. నేటి యుదయము మెయిలులో కాకినాడకు సతీ సమేతముగ వచ్చిరి. హిందువులు, మహమ్మదీయులు అన్ని తెగలవారు తండోపతండములుగ భజనలతో, వాయిద్యములతో స్టేషనువద్ద నుండి వారిని నూరేగిం

# పరమాత్మ-హిందూమత సిద్ధాంతము.

(సి. సి. సుబ్బారాయుడు గారు.)

IX

జ్ఞానము, ధ్యానము, జితేంద్రియము, యివ్వియే హృదయము పవిత్రత చెందునటుల, ఆత్మ ఉత్కృష్టావస్థ చెందునటుల చేయును. అజ్ఞానము, పాపము, యింద్రియ లోలత్వము, యివియే ఈశ్వరునుండి దూరముచేయును. యిట్టి భావము యుగ యుగముల నుండి నొక్కి వక్కాణింపబడు చున్నది.

"నాకు ధర్మమేమో తెలియును. కాని దానిని ఆచరించుట కుద్యుక్తుడను గాకుంటి. నాకు అధర్మ మేమో తెలియును; కాని దానిని విడుటకు సంసిద్ధుడను గాకుంటి; శక్తి లేకున్నది. ఓ ఋషికేశా! నీవు నా హృదయమునం దధివసించి యున్నాడవు. గాన నీ యిచ్ఛప్రకారము నన్ను అనుజ్ఞింపుము. నేను నీ ఆజ్ఞ ప్రకార మాచరించుదును" అని భీష్మ ధర్మోత్తరమున మానవ అల్పజ్ఞత్వమును గురించి చెప్పబడియున్నది. "మంచిది అని తెలిసినను దానిని ఆచరించను; ఇది చెడుగు అని తెలిసినను దానిని నేను తరుచు చేయుచుందును" అని సైయింటుపాలుడు చెప్పియున్నాడు.

నవీన ధర్మమగు బ్రాహ్మ ధర్మ స్థాపనయందు హిందూమతము ప్రముఖ్యత వహించియున్నది. ముందే వేని ధర్మములు స్థాపింపబడినను హిందూమతము వాటి స్థాపనయందు ప్రాముఖ్యత వహింపక మానదు. కొందరు అభిప్రాయ పడునటుల హిందూమత మెన్నటికి విశ్వజనీనమగు మతము కానేరదు. మానవుడు అల్పుడు; వాని జ్ఞానము అల్పము. మతములన్నియు మానవులచే స్థాపింపబడినవే సత్యము అనంతము, జ్ఞానము అనంతము. యివ్వి రెండును నిరంతర వికాసము చెందును. గాన సంపూర్ణ సత్యమే మత మందును గానరాదు. ఒక మహాదాదర్శము యొక్క ఉద్దేశ్యము భూతకాలములో పొందబడిన సత్యమును తిర్గి విశదీకరించుటయే గాక వర్తమానమునందు మహత్తరములగు భావములు, ఆశయములు పుట్టించుచు తాను పూర్ణత్వము చెందుటకు గాను బూర్తిగ భవిష్యత్తునకు విడువవలయును. యిట్లు చెప్పుట ఎడ తెగని ప్రేరన ప్రేమ, జాగ్రత్త వహించునో, ప్రత్యేక వ్యక్తియందు గూడ అంత ప్రేమ, జాగ్రత్త వహించును. మన దైనికానుభవములను, మన మెంత నీచులమైనను ద్రోసివేయజాలడు. మన పోనగువారి యొక్క అనుభవములు గూడ ప్రస్తుతము గాకపోయినను, ముందైనను మహత్తరములై వెలయును. మన అల్పత్వము గురించి, హృదయ వాంఛల గురించి, ఆధ్యాత్మిక విషయముల గురించి పరధ్యానము వహించరాదు; వహించలేము. సత్య మెక్కడున్నను వందనీయమే. ఆమోదింపవలసినదే. ఏలయన సత్యము ఈశ్వరునిది; ఈశ్వరజనితము. "హిందూమత మందే పూర్ణ సత్యము కలదు; మీకు తక్కిన మతములతో గాని, తక్కిన జాతులతో (Nations) గాని, తక్కిన నాగరకతలతో గాని పని లేదు" అన్నచో హిందూదేశము మరింత అధోగతి పాలగుననుటలో నెంతమాత్రము నతిశయోక్తి లేదు. సత్యము నిరంతరాభివృద్ధి కలది; సత్యము ఒక్క ప్రదేశమునకే, ఒక్క యుగమునకే చెందియుండలేదు; సత్య మెక్కడ జన్మించిన నేమి, ఎప్పుడు ఉద్భవించిన నేమి అయ్యది నాది; అట్టి సత్యాకాంక్ష తృప్తిపరచుకొనుటకు నిరంతరము హృదయాంతరాళములలో ప్రార్థించవలెను; ఆధ్యాత్మికముగా నీశ్వరోపాసన గావించవలెను; ఈశ్వరుడు ఆత్మ స్వరూపుడు; సత్యమూర్తి గనుక ఆయనను ఆత్మీయముగా నుపాసింపవలయును; అట్టి ఉపాసన గావించిన యెడల ఈశ్వర సందర్శనము పొందగలము; అప్పుడే ఈశ్వరుడు మనయందాసీనుండగును, అప్పుడే ఈశ్వర ప్రేమ మన హృదయ క్షేత్రమును ముంపివైచును అని సాటించు. బ్రాహ్మ ధర్మము యొక్క తత్వము, విశ్వజనీనత్వము ఈశ్వర సహాయము వలన గ్రహింపగల్గుదుము గాక! విశాల దృష్టి, విశాల హృదయము కల్గియుందుము గాక!

చ. స.

## ప్రకటన.

కాకినాడ బ్రాహ్మసమాజము.

ఈశ్వరోపాసన.

ఆదివారము, 3-౮-౩౧ సాయంకాలము ౬ గం॥

ఆచార్యులు—శ్రీ వి. వి. రాయుడు గారు

**The Dharma Sadhani Press,**

COCANADA.

*All Kinds of Job work*

*in*

**English & Telugu**

*Promptly and Neatly*

*executed.*



## యోగము.

పరోక్షము: అపరోక్షము.

ధర్మజీవనమునకు తోడ్పడు ఉత్తమ గ్రంథరాజము.

భక్తాగ్రేసరులు.

బ్రహ్మానంద కేశవచంద్రునిచే

విరచితమగు

సుప్రసిద్ధ గ్రంథమునకు

ఆంధ్రీకృతము.

వెల వి. పీ ఖర్చులతో **5** అణాలు.

వలయువారు:—

ధర్మసాధనీ కార్యస్థానము,

కాకినాడ.

అని వ్రాయవలయును.



## కేసరి—పత్త్రత్రయము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు బుతుశూల, బహిష్టు కాకుండుట, ఆకాల బహిష్టు, మైల జాస్తిగాను, తక్కువగానుపోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళనొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీమర్మ వ్యాధులను కుదుర్చును. 24. డో రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి ముఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 5. 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకొండ, మన్యసమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహోశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,

ఎగ్మోర్, మదరాసు.



# P. SUBBA ROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

# పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీ వెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.

ఏలికె పాము మందు.

41 పేగులలోనుండు యెటువంటి కల్మషములను బయలుపరచి ఏలుక పామువలన గలుగు యావత్తుబాధలున్ను నివారణచేసును. దేహారోగ్యము నిచ్చును. ఏలుక పాములు కడుపులోయుండి అడుగు కడుగు బళువు ఆకలిబాధ అపరిమితమైన ఆకలివలెతోచుట, భోజనం చేసినవెనుక కడుపునొప్పి, విరోచనం కావటం, నోరు దుర్గంధం, [illegible] ఆరోచనం గాయుండటం, జ్వరం, తలనొప్పి, ముక్కులోను, ఆసనములోనుమంట, నోటిలో చేపురట్టి నీరు, నా

వెల సీసా 1కి అణాలు 10.

1 మొదలు 12 సీసాలవరకు పంపుటకు వి. పి. ఖర్చు అణాలు 7 ప్రత్యేకము.

బొల్లికి మందు.

పైన వ్రాయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు

## అమృతాంజనము.

## సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్తక్యాలండరు

విక్రియమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0=4=0 వి. పి. ఖర్చులు సహా 0=6=0

వెంటనే వ్రాసుకొనవలయును.

| లోమర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0=6=0 | డబ్బి 1 కి, 0=2=0 | సీసా 1 కి, 0=12=0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు, జెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బితో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫ్రిరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మద్రాసు.

శ్రీమాన్ వైద్యరత్న పండిత
డి. గోపాలాచార్లుగారు స్థాపించిన

## ఆయుర్వేదాశ్రమము.

55, ఆచారప్పన్‌వీధి, జార్జిటవున్, మదరాసు.

ఇందు, మామూలురీతిగా మందులు విక్రయింపబడును. ప్లేగు, కలరా, ఇన్‌ఫ్లుయెంజా మున్నగు వ్యాధులకును. తదితర వ్యాధులకును మందులు దొరకును.

వ్యాధివివరములను వ్రాసిన, మందులు నిర్ణయించి పంపబడును.

కోరువారికి క్యాటలాగు ఉచితము.

ఎస్. మాధవమీనన్ (ఆయుర్వేదాచార్య)
తంతి విలాసము } డి. దేశికాచార్యులు,
'పండిట్', మదరాసు. } జాయింటు ప్రొప్రయిటర్లు.



## ధర్మసాధని.

ప్రకటన పద్ధతి.

| | 1 సం॥ | ½ సం॥ | ¼ సం॥ |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ ,, | ,, 40 | ,, 24 | ,, 16 |
| ¼ ,, | ,, 24 | ,, 16 | ,, 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానె చెల్లింపవలెను.

**Reg. No. M. 1094.**

**The Dharma Sadhani, Cocanada.**

(Printed and Published by K. Hanumanta Rao, at the Dharma Sadhani Press, Cocanada.)